# కొత్త ప్రమోషన్ విధానం ఒప్పందం

## నాన్ ఎగ్జిక్యూటివ్స్ ప్రమోషన్ విధానంపై ప్రమోషన్ కమిటీ సిఫార్సులు

1. 1.4.2008 నాటికి బిఎస్ఎన్ఎల్ రెగ్యులర్ ఎస్టాబ్లిష్మెంట్‌లో (సబ్‌స్టాంటివ్) నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులో నాన్ ఎగ్జిక్యూటివ్ పే స్కేలు వేతనం పొందుతున్న నాన్-ఎగ్జిక్యూటివ్స్ (బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన / నియమించబడిన) అందరికీ టైంబౌండ్ ఐడిఏ పే స్కేల్ అప్‌గ్రెడేషన్స్ ఇవ్వబడతాయి. బిఎస్ఎన్ఎల్ ఏర్పడకముందు ఉద్యోగికి లభించిన అప్‌గ్రెడేషన్స్‌తో నిమిత్తం లేకుండా, బిఎస్ఎన్ఎల్‌లో గరిష్ఠంగా నాలుగు అప్‌గ్రెడేషన్స్ ఇవ్వబడతాయి.

2. నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి బిఎస్ఎన్ఎల్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ ఐడిఏ స్కేలులో చేసిన సర్వీసు మాత్రమే క్వాలిఫయింగ్ సర్వీసుగా పరిగణించబడుతుంది.

3. నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి ఒక నాన్-ఎగ్జిక్యూటివ్ ఐడిఏ పే స్కేలులో 8 (ఎనిమిది) సంవత్సరాల క్వాలిఫయింగ్ సర్వీసు చేసిన అనంతరం తదుపరి ఉన్నత ఐడిఏ పే స్కేలుకు అప్‌గ్రెడేషన్ ఇచ్చే విధంగా నాలుగు ఐడిఏ పే స్కేలు అప్‌గ్రెడేషన్స్ ఇవ్వబడతాయి.

4. 1.10.2000కి ముందు డిఓటిలో నియమించబడిన నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు పే స్కేలు అప్‌గ్రెడేషన్‌లో ఈ క్రింది విధంగా కన్సెషన్ ఇవ్వబడుతుంది.

   ఎ) 1.10.2000 నాటికి ఉద్యోగి ఉన్న ఐడిఏ పే స్కేలులో 4 సంవత్సరాలు సర్వీసు చేసిన అనంతరం తదుపరి ఉన్నత నాన్-ఎగ్జిక్యూటివ్ ఐడిఏ పే స్కేలుకు మొదటి అప్‌గ్రెడేషన్ ఇవ్వబడుతుంది. ఈ అప్‌గ్రెడేషన్ 1.4.2008కి ముందుగా జరిగితే అది నోషనల్‌గా ఇవ్వబడుతుంది. పే ఫిక్సేషన్ బెనిఫిట్ 1.4.2008 నుండి ఇవ్వబడుతుంది.

   బి) తదుపరి ఉన్నత నాన్-ఎగ్జిక్యూటివ్ ఐడిఏ ఏ స్కేలుకు రెండవ అప్‌గ్రెడేషన్, మొదటి అప్‌గ్రెడెడ్ ఐడిఏ పే స్కేలులో 7 సంవత్సరాల సర్వీసు చేసిన అనంతరం ఇవ్వబడుతుంది.

5. తదుపరి నాన్-ఎగ్జిక్యూటివ్ ఉన్నత ఐడిఏ పే స్కేలుకు అప్‌గ్రెడేషన్‌కు అర్హతని నిర్ధారిత స్క్రీనింగ్ కమిటీ/డిపిసి నిర్ణయిస్తుంది.

6. ఈ ఐడిఏ పే స్కేలు అప్‌గ్రెడేషన్‌కు పోస్టులతో నిమిత్తం లేనందున పోస్టుల ఆధారిత రోస్టర్లు రూల్సు వర్తించవు. కానీ రాజ్యాంగం కల్పించిన రక్షణలన్నీ అమలు చేయబడతాయి. ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు కన్సెషన్‌గా అప్‌గ్రెడేషన్‌కు అర్హత విషయంలో స్టాండర్డ్స్ సడలించబడతాయి.

7. ఈ విధానం ప్రకారం ఇచ్చే ఏ టైంబౌండ్ ఐడిఏ పే స్కేల్ అప్‌గ్రెడేషన్ అయినా, ఆ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగికి వ్యక్తిగతంగా ఇచ్చినదిగా పరిగణించబడుతుంది.

8. 1.10.2000 తేదీ నుండి ఈ ప్రమోషన్ విధానాన్ని నోటిఫై చేసే తేదీ వరకు ఇప్పుడు అమలులో వున్న ఓటిబిపి/ బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి విధానం ప్రకారం ఉద్యోగికి లభించిన ఏ పే స్కేలు అప్‌గ్రెడేషన్ అయినా, ఈ కొత్త విధానం ప్రకారం ఇచ్చే మొదటి అప్‌గ్రెడేషన్‌గా పరిగణించబడుతుంది. కానీ, అటువంటి ఉద్యోగి ఈ ఓటిబిపి/బిసిఆర్/ గ్రేడ్-4/ఏసిపి ప్రమోషన్‌ను వదులుకొని పైన 4(ఎ) పేరాలో తెలియజేయబడిన అప్‌గ్రెడేషన్‌కు ఆప్షన్ ఇవ్వవచ్చును.

9. నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరికీ ఈ నూతన అప్‌గ్రెడేషన్ విధానం ఆటోమేటిక్‌గా, ఒకే విధంగా అమలులోకి వస్తుంది. ఈ నాన్-ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ విధానాన్ని నోటిఫై చేసిన అనంతరం ఇప్పుడున్న ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి విధానం రద్దవుతుంది. కానీ ఉద్యోగి ఎవరైనా తనకి ఈ కొత్త విధానం వద్దని అనుకొంటే తనకి ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఏసిపి విధానం కొనసాగించాలని ఆప్షన్ ఇవ్వవచ్చును.

10. ఇప్పటికే 8570-245-12245 పే స్కేలులో వున్న నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు పే స్కేలు అప్‌గ్రెడేషన్ అమలుకు వీలుగా ఒక కొత్త నాన్-ఎగ్జిక్యూటివ్ పే స్కేలు రూ. 9200-250-13200 (ఎన్ఇ 12)ని ఎడ్మినిస్ట్రేటివ్ మినిస్ట్రీ (కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ)తో సంప్రదించి ఏర్పాటు చేయటం జరుగుతుంది.

11. ఈ ఎన్ఇ 12 పే స్కేలుని ఈ కొత్త ప్రమోషన్ విధానం ప్రకారం ఒకటవ / రెండవ / మూడవ అప్‌గ్రెడేషన్‌గా పొందిన వారిలో 10 శాతానికి, ఈ ఎన్ఇ12 స్కేలులో ఒక సంవత్సరం చేసిన తరువాత, సెలక్షన్ విధానం ప్రకారం రూ. 9850-250-14600 స్కేలుకు అప్‌గ్రెడేషన్ లభిస్తుంది.

ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

సం/-
**(వి.వి.ఎన్. నంబూదిరి)**
జనరల్ సెక్రటరీ
బిఎస్ఎన్ఎల్ఇయు

సం/-
**(హెచ్.టి. సంగ్‌ఖుమి)**
పిజిఎమ్ (ఎస్‌పిఎఫ్)
ఛైర్ పర్సన్

సం/-
**(పి. అభిమన్యు)**

సం/-
**(షకీల్ అహ్మద్)**
జిఎం (ఎస్ఆర్)

సం/-
**(వి. సుబ్బురామన్)**

సం/-
**(ఆర్.కె. మిశ్రా)**
జి.ఎం. (పర్సనల్)

సం/-
**(పి. అశోకబాబు)**

సం/-
**(అరుంధతి పాండా)**
జిఎం (ఇఎఫ్)

సం/-
**(రాజేంద్రప్రసాద్)**
ఎజిఎం (పర్సనల్

## (ఒప్పందం తేది 30-10-2008)

కామ్రేడ్స్,

ఈ చారిత్రాత్మక ఘన విజయం సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరికీ అభినందనలు.

అభినందనలతో...
BSNLEU
**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**
**ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్**